ANDHRA JYOTI, Vijayawada. Regd. No H. 543

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 249 | విజయవాడ, మార్చి 11, 1968 సోమవారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టు ద్వారా రు. న.పై.
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

121047

200 యేళ్ళనాటి పడవ

రంగూన్, మార్చి 10 — రంగూన్ కిటికీలో వున్న యాన్ మియా ఆంగ్ అనుయాయి పడవకు ఒక నల్ల ఒడ్డు అరిగిన త్రవ్వకాలలో రెండు వందల యేళ్ళనాటి పెద్ద కొయ్య ఎనిమిదవ ఒరటి బయట పడింది. దాని పొడవు 85 అడుగులు, వెడల్పు 18 అడుగులు, ఎత్తు ఆరున్నర అడుగులు, అది పన్నెండు అడుగుల లోతున ఇంత కాలం చెక్కుచెదరకుండా వున్నది. అది యుద్ధ పరికరం కావచ్చు నని పురాతత్వ పరిశోధకులు పేర్కొనిస్తున్నారు.

నెల్లూరు ప్రమాదంలో గాయపడిన మరొకరి మరణం

బస్సు డ్రయివర్ పోలీసులకు లొంగుబాటు

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

నెల్లూరు, మార్చి 10 — నిన్న తెల్లవారుఝామున బస్సును రైలు ఢీకొన్న ప్రమాదంలో గాయపడినవారిలో మరొక వ్యక్తి నేటి ఉదయం నెల్లూరు ఆస్పత్రిలో మరణించారు.

అతని పేరు కిల్లి పూర్ణచంద్రరావు, అతను హనుమాన్ జంక్షన్ వాస్తవ్యుడు.

ప్రమాదస్థలిలో చనిపోయినవారిలో నాలుగు మృతదేహాలను వారి బంధువులు గుర్తించారు.

వారి పేర్లు 1. బద్దేపల్లి వైవయ్య, 2. కడప గోవయ్య, 3. కడప వెంకటయ్య (మూడు సంవత్సరాల పాప) 4. కడప వీరయ్య (పెళ్ళికుమారుడు) వీరు నలుగురు గుంటూరువల్లా వెంకటపాలెంకు చెందిన రక్షక భటులు.

విజయవాడకు చెందిన మరొక పెళ్ళివారు కూడా ఈ బస్సులో ప్రయాణం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

గాయపడిన వారికి నష్టపరిహారం

రైల్వే అధికారులు గాయపడినవారికి 9,200 రూపాయలు ఇచ్చారు. తీవ్రగాయాలు తగిలిన ఎనిమిదిమందికి ఒక్కొక్కరికి నాలుగు వందలరూపాయలు చొప్పున, స్వల్పగాయాలు తగిలినవారికి ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల చొప్పున ఇచ్చారు.

ప్రమాదానికి గురయిన బస్సు డ్రైవర్ గత రాత్రి పోలీసులకు దొరికిపోయాడు. బస్సు కండక్టర్ కూడ ఇంకా తెలియరాలేదు.

ప్రమాదం ఎవరివల్ల

విజయవాడ, మార్చి 10 — (ప్రత్యేక ప్రతినిధి) మార్చి 10 — నిన్న తెల్లవారుఝామున నెల్లూరు దగ్గర జరిగిన బస్సు రైలు ప్రమాదం వల్ల ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరికొన్ని డజన్లమంది గాయపడ్డారు. ఈ ప్రమాదానికి కారణం ఎవరు? అనే ప్రశ్న ఉదయించడం సహజం. ఈ ప్రమాదానికి కారణం ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడం కష్ట

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

విషాదకరం

పుణ్యానికి పోతే పాపమెదురైనటు తిరుపతి వెడుతున్న యాత్రికులు ఘోర ప్రమాదానికిగురికావడం ఎంతైనా విషాదకర సంఘటన.

నెల్లూరుకు సమీపంలో రైలుపట్టాల మీద నిలిచివున్న టూరిస్టు బస్సును ఎక్స్‌ప్రెస్ బండి వచ్చి గుద్దుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఎంత జాగ్రత్తగా వున్నా ఏవో రైలు ప్రమాదాలు అడపాతడపా తప్పవు. కాని, శనివారం తెల్లవారుఝామున జరిగిన ఈ ప్రమాదం కేవలం తగిన జాగ్రత్తలు గైకొనక పోవడం వలనే జరిగిందనడంలో సందేహం లేదు. లెవెల్ క్రాసింగ్ వద్ద రైలు పట్టాలమీద బస్సు నిలిచివుండడం ఎందుకు సంభవించింది? అటూ ఇటూ మోటారు వాహనాలు జడ్డుగా ఉండడం ఎందుకు జరిగింది? వాటిని సరాలంగా తొలగించడానికి ప్రయత్నం ఎందుకో జరగలేదు? ఆ సమయానికి రైలు అవైపు రానున్నదని గేటువద్ద సిబ్బందికి తెలియదా? గేటును ఎందుకు మూసివేయలేదు? లేదా, రైలుబండిని ఆపడానికి ఎందుకు ప్రయత్నించలేదు?

ఈ ప్రశ్నలన్నీ సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఎక్కడో ఎవరి లోపంవల్లనో, అజాగ్రత్తవల్లనో నిర్లక్ష్యం వల్లనో ప్రమాదం జరిగిపోయింది. కొన్నినిండు ప్రాణాలు బలియై పోయి, కొందరు తీవ్రగాయాలకు లోనుకావడం జరిగిపోయింది. దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపడం, బాధ్యులను కనుగొని తీవ్రంగా శిక్షించడం అవసరం. అంతేకాదు- ఇకముందు ఇటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా రైల్వే అధికారులు అన్ని జాగ్రత్తలు గైకొనడం సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడం కూడా అవసరం. విషాదకరమైన దుర్మరణానికి లోనైన వారి కుటుంబాలకు తత్కర్తలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

సముచిత తీర్మానం

బ్రిటీషు కొద్ది సంవత్సరాలుగా దేశాన్ని కలవరపరుస్తున్న సమస్యలలో ఒకటి విద్యార్థి లోకంలో ఏర్పడిన అశాంతి.

తరుచుగా దేశంలో ఏదో ఒకచోట విద్యార్థుల ఆందోళనలు జరుగుతూనే వున్నాయి. వారికి ఏవో సమస్యలు వుండకపోవు. కాని, ఒక్కొక్కసారి అతి స్వల్ప కారణాన్ని పురస్కరించుకుని పెద్దపెట్టున అల్లర్లు జరిగిన సందర్భాలు కూడా ఎన్నో వున్నాయి. వీటివల్ల ఇటు విద్యార్థులకు చదువులు వాడిపోవడం, అటు శాంతి భద్రతలకు భంగం వాటిల్లడం, మొత్తంపై దేశానికి అన్నివిధాలా నష్టం కలగడం జరుగుతున్నది.

ఈ సమస్యను గురించి అనేక విధాలుగా చర్చలు జరిగాయి, దానికి కారణాలను తెలుసుకొనడానికి, నివారణోపాయాలను అన్వేషించడానికి ప్రయత్నాలు జరిగాయి. కాని, అవేవీ ఫలించకపోవడం విచారకరం.

విద్యార్థిలోకంలోని ఈ అశాంతి ప్రధానంగా బాధించేది విద్యార్థులనే. అంతేకాక, విద్యార్థులు సమస్యలను గురించి విద్యార్థులకు తెలిసినంతగా ఇతరులకు తెలియకపోవచ్చు కూడా. అందుచేత వాటిని గురించి విద్యార్థులే స్వయంగా చర్చించడం, పరిష్కారమార్గాలను కనుగొనడానికి యత్నించడం ఎంతైనా సముచితం కాగలదు.

ఇటి ప్రయత్నాన్ని మొన్న ఉస్మానియా విద్యార్థుల సంఘం చేయడం ముదావహం. తమ సమస్యలను, అవి ఎంత తీవ్రమైనవైనా, సంప్రతింపులద్వారా శాంతియుతంగా పరిష్కరించుకొనాలని, ఎట్ట పరిస్థితులలోను దౌర్జన్య చర్యలకు తావీయరాదని, తమ విషయాలలో రాజకీయపక్షాల జోక్యాన్ని ప్రతిఘటించాలని ఉస్మానియా విద్యార్థుల సమావేశం తీర్మానించింది.

ఇది ఆదర్శప్రాయమైన తీర్మానమనడంలో సందేహం లేదు. ఇదే బరువడిగా మిగిలిన విశ్వవిద్యాలయాల విద్యార్థులు, కళాశాలల, తదితర విద్యాసంస్థల విద్యార్థులు నియతం సమావేశాలు జరిపి, తమ సాధిక బాధలను చర్చించుకుని, తమకు, దేశానికి కూడా శ్రేయోదాయకమైన నిర్ణయాలకు రావడం జరిగితే అంతకంటె అభినందనీయమైన చర్య మరొకటి వుండదు.

పాడి పంటలు

పాడి పరిశ్రమ — భారతదేశం సాధించవలసిన పురోగతి

పంటల దిగుబడిలో సగమంత వెనకబడి వున్నామోనాడి విషయంలో కూడా అంతే. ప్రపంచంలో ఏదేశంలో లేనన్ని పశువులు మన దేశంలో వున్నాయి. అయితే లాభమేమిటి? ప్రపంచంలో ఏదేశంలోనైనా ఎన్నారి పాలిచ్చే పశువులు లభించే పాలల్లో సగం మోతాదయినా మన పాలకు లభించడం లేదు తీరా చెప్పవస్తే "గోమాత" అటూ పూజలు చేస్తాం.

మన్యాలలో చింతకాయలు రాల్తాయా? పూజలతో గోవు తదుపు నిండుతుందా? పొదుగునిండా పాలు పడితాయా? ఏవో నాలుగు బక్కచిక్కిన పశువులు దొడ్డిలో వుంటే సరిపోతుందా?

వాటికి సరియైన తిండి పెడితేగదా? అవి కూడా కొన్ని మనుషులండి— అంటే వాటు యిచ్చేదేమి? వాటు లేండి. బ్రిటిష్వన్నీ లేచినట్టి ఇల్లాలు కాపీ అంటివ్వడాయే. పాపం, తెల్లవాళ్ళలాగ పాలులేని కాపీ త్రాగలేమయా! నీళ్ళతో చేసిన పాలు పోసి కాపీనే నాంతకొనాయయ్యే! "ఇంతకూ నీ పొదుగు ఎమిటయ్యా? ఏం చేయమంటావు? పూలు, పుష్పగుచ్ఛాలు చేయమంటావా ఏం చేసినా పాలు యిస్తాయి." అని అడుగుతాడు కదూ! అలా అడిగితే చెప్పేస్తాను— చెప్పేస్తాను ఏమని. అందరికన్నట్లే తర్వాత తుదివారైనే ఒప్పుకొనేవి లేదు. చెప్పేదేదో, పాపధానంగా అతనికి వివరించేసుకుంటాను: దానిని అతనిబుర్రలో పెట్టండి!

పూలు, పుష్పగుచ్ఛాలతో కడుపు నిండిపోతే, క్షుణ్ణా ఈ దేశంలో ప్రత్యేకించి, పండవద్ద ప్రజాపోషకులంటూ వెర్రిమొర్రి పనులు చేయడం దేనికి? అహా! అర్థరహితం గోపూజలు చేస్తే అందరి కడుపులు పాలతో నిండిపోవా, అనుకు ఏ అంటోనలు. హాహాకారాలు లాండివాయి! అందుకనే మన గురజాడ మహాకవి ఏమన్నాడో తెలుసా? పాడి పంటలు పొంగి పొరలే దారిలో నీవు పాటుపడవోయ్" అని.

అంటే దోడో పుట్టు గేదెలను, ఆవులను సరిగా మేపకుండా, వాటి దూడలకు కూడా పాలు లేకుండా చేసి "వాటి మీదులను బిగిమాట్టి" పాలు పిండుకోవడం కాదు.

"పాడి పశువులను సరిగా మేపి, వాటి అలనా పాలనా సరిగా చూసుకు బూంతు యిచ్చే పాలను పేంచవలసి"దర్థం.

"పాడిపశువు అలనా పాలనా ఎలా గుండాలో తెలుసుకోవాలనుకుంటే ఇక సావధానంగా చదవండి!

"తరుకు బెరుకు నాట్లు పెడేం..." అన్నట్టుగా, అలక్షణాలుగల అనేక అవుతుగాని, గేదెలుగాని దొడ్డిలోంచి వుండకుండా బయటకు వదిలేస్తే ఒక గోవు లేదా ఒక గేదె ఎంతకు అది నిది పేరు. అందుకనే అవుగాని, గేదె గాని కొనుక్కునేటప్పుడు అవు అవు "అల్లి" అంటే ఏమిటో తెలుసుకోవాలి. ముఖ్యంగా అ అల్లిపాలా పాలిచ్చేదో లేదో తెలుసుకోవాలి బాగా పాలిచ్చే వంశానికి చెందిన పశువు కొనుక్కోవాలి.

అవునూ, గేదెగాని ఏర్పరచినదు. దానిని మేలి రకపు అంటోతు లేదా ఎడబోతుతోనే కలపాలి. అవుడే ఎక్కువగా పాలిచ్చే దూడలు ఆ ఆవుకు పుడతాయి. ఆ విధంగా పాల ఉత్పత్తి పెరుగుతుంది ఇవుకు కృత్రిమ పద్ధతిని వీర్యసంపర్కం Artificial insemination దాలా ఆవుకు గాని, గేదెకుగాని గర్భధారణ" జరిగేటట్టు చేయగలుగుతున్నారు అందుకు అనేకచోట్ల వీర్యోత్పత్తి కేంద్రాల నుంచి Semen Bank ఇలాంటి జాతి అబోతుల ఎనుబోతుల వీర్యం అనేకప్రదేశాలకు సురక్షితంగా సరఫరా చేయబడుతున్నది

ఇంతకూ మేలిరకపు పాడి పశువు లక్షణాలు ఏమిటి? అని అడుగుతారుగదూ? ఎంతకీణమైన పాడిగొడ్డు—

- ఆరోగ్యంగా వుండాలి.
- శరీరం మృదువుగా బిగువుగా వుండాలి.
- ఆకారం పొదుగుల దగ్గర బాగా వెడల్పుగా వుండి, ముందుకు పోయి, కొంచెం తగ్గిపోవాలి.
- ఎక్కువగా కొవ్వుపట్టి వుండకూడదు.

(ఎక్కువగా కొవ్వుపట్టితే పశువు మరింత కొవ్వుపట్టిందుకుగాను అనే అందోళ వుపయోగించుకుంటుంది. పాల ఉత్పత్తికి ఈ అందోళ చాలా తక్కువగా వినియోగించుకుంటుంది.)

* పొదుగు పెద్దగా వుండాలి, ప్రక్కలు పరిపక్వంగా వుండాలి. ప్రక్కలు చక్కగా, మరీ ప్రక్కలు క్రిందకు వేలాడకపోవుంటారాదు ఏ మాత్రం పొదుగులో ఎగుడు దిగుడు లుండకూడదు. పొదుగు ముందు భాగం ముందుకు వాలి వుండాలి. వెనక భాగం కొంచెం పెడ్డగావుండి గుండ్రంగా తిరిగివుండాలి. పైకి లాగినట్టుగా వుండాలి. పొదుగు పొడవాటి వాలున్నప్పుడు పొదుగును పట్టుకుంటే మీతగా "స్పాంజిలా" వుండాలి. పొదుగులో కొవ్వు, కండలు, కణితులు ఏమీ లేకుండా వుండకూడదు. పాలు పితికిన తర్వాత, పొదుగు పిప్పిలుగా తగిలి తీసిన తర్వాత - తప్పకుండా పొదుగు - కుదించుకు పోవాలి.

చనులు

ఒకే పొదుగు, లావు స్థూపాకారాన చనులు వుండాలి. నాలుగు సరదూరంలో వుండాలి.

రక్తనాళాలు

పొదుగును రక్తాన్ని తెచ్చే రక్తనాళాలు ఎన్ని ఎక్కువగా, అవి ఎంత పెద్దవా పొదుగు పుష్కలంగా కనిపిస్తుంటుంది గేదె లేక ఆవు ఎక్కువ పాలనిస్తుంది. ఈ మూడిరి లక్షణాలూ గేదెకు లేక ఆవుకు ఎన్నుకుంటే "పాడికి కొదువులేదు. ఇలాటి "ఎకువు గొడ్డు" ఒకటున్నా చాలు. కేవలం అద్దకేదు యిచ్చే, అరకిలో పప్పులను పెట్టుకుని పేడ ఇలాటి ఆ ఎనుకాడి లక్షణాలగల "పాడిపశువు" వుంటుంటే అది మనకు "కామధేనువు" అవుతుంది. ఏమంటారు? చక్కుంచక్కు పాలు గొడ్డు మీ దొడ్డిలో లేదు ఇకనుకు మీ పేరిట కామధేనువుల లాటి పాడి పశువులను పెంచండి మీ దొడ్డి నిండా కళకళలాడుతుంది. మీ "పాడి పంటలు" పండుతుంది.

తిండి తిండి!

మనకు ఎలాటి పశువు కావలసినదో తెలియదు, అదే పశువుల మనకు రెండు అంటే నిన్న మీ కోవ్వడ అంటే, కొవ్వుడం కొవ్వుడంటేగదా పశువు పెరిగిన అంటే పెద్దంది "గాలి దీపం పెట్టి గుడ్డుపట్టి నీ మహిమ" అంటే ఎలా కుదురుతుంది. మనం తిండి పెడితేనే పనిచేస్తాం. మనకు రోజులు అండి లేకుండా వుంటే పనిచేస్తాం. పనిచేస్తే పనిచేయకపోతే లేదనే లేదు. అలాగే పశువు తిండి పెట్టకుండా పాడిపశువు పాలిస్తుందా? అదేం అన్యాయం! పాలు పాలిస్తుంది కాలిలో కొంతమంది దాని పిదాస్తాం "తిండి కలిగితే కండి కలదయ్య కండ గలవాడేమి ఘోరం" అని అన్నారు అమరకవి గురజాడ.

మన మనసికి కండి కలగాలంటే, తిండికావాలి, మరి ఆ తిండిలో పాలు, పెరుగు, వెన్న వున్నాయనే మాట తెలుసుకుంటే. వాటి విలువ పశువులకూడా తండ అలవడుతుంది గురువు వస్తుంది. "తిండి కలిగితెనె పాడిపశువులు పాలిస్తాయి" అనేది తెలుసుకోగలుగుతాం "తిండి"అంటే ఏమో ప్రాథమికమైన పశువు పరిగడ్డి చొప్పుకడి పొలం పశువుకు వేసితే సరిపోయి, దానికి పుష్కలమైన ఆహారం పరిపుష్టినంత పరిగడ్డి పశువులో యివ్వాలి.

ఇక్కడ పరిపుష్టి ఆహారం అంటే, పెట్టే తిండిలో జావు, అంటంపు, గుర్రపు మసాలా లాంటి పోగుపుపదార్థ మెక్కువుండాలి. పప్పుపొడి ఉండాలి. మిరపలు మిరపలు వుండాలి కొంచెం ఉలవలు లాంటి వాటిని నానబెట్టి దుప్పి పిడాలు కొంత ఉప్పుకూడా కలపాలి. పిడిసరుగా చేసేటప్పుడు ఆ తిండిలో కొద్ది బెల్లపుపొడి ఎదార్థాలను కలపాలి. ఆవుగాని, గేదెగాని పన్నెండు లీటర్ల పాలిస్తుంటే, దానికి తిండిలోకూడా పెట్టిస్తూ, తగిలేటా వుండాలి. వాటిగా లీటర్ల పాలిచ్చే పశువులూ, ఎనిమిది లీటర్ల పాలిచ్చే పశువులూ ఒకే విధంగా తిండి పెడితేం ఎనిమిది లీటర్ల పాలిచ్చే పశువు చెడిపోతుంది.

ఎట్లయ్యా! అయితే మా మనుషులంతా అహారం తీసుకున్నామో అంత లెక్కతీయాలి. ఆయితే పశువులయితే, దాలివా దాలక పోయినా ఈ రోజులలో రేషనింగు పోయాయి అన్నారు గిన్నెలనే పొంగించుకోవాలి. నల్లబజారులో కొనుక్కోవడానికి స్థితిగలదారికి పశువు రేషనుకుంటాయి రోజూ పశువుకు పశువుకు మధ్య గ్రామాలు తిరిగి ఒకటికి అవి లియ్యాలి రేషన్‌లో యార్చుకోవడానికి మనకు పశువుకు కూడా "రేషను" అని అంటూ కొనుక్కోవాలి. ఆ "రేషను" దాన్ని పెడ్డి మాత్రేదిగాను, యిచ్చే పాలను ఎక్కువగాను పుంటారు. వాడ పశువు తన జీవితాన్ని చెప్పుకోనుకోడానికి అలాగే మనకనవసరమైన పాలను దాని స్తోమతకు తగ్గట్టుగా యిచ్చేదిగాను వుండాలి.

మనం ఒక్కరు వారి అన్నం మాత్రమే ఎలాగు తినలేమో! అన్నంకు తోడు కూరలు, పచ్చళ్ళు, పులుసు, పొరు వగైరా చేస్తు నంటూ మా అలాగే పాడిపశువుకిచ్చేటంలో కూడా పప్పు పిచ్చి అన్ని విధాలా వుండేటట్టు చూడాలి.

సాధారణంగా పాలిచ్చే ఆవుకు ఈ కింద చూపించినదిగా "రేషను" నిర్ధారణ చేసుకోవచ్చు.

4 నుంచి 5 కిలోల ఎండిమేత, లేదా పచ్చటి 15 నుంచి 20 కిలోల ఎండిగడ్డి లేక మేత; తదిచ్చే ప్రతి రెండున్నర కిలోల పాలకూ ఒక కిలో చొప్పున సాంద్రమిశ్రమం (కాసీ ఎన్‌షేటీ మిశ్రమం) 60 నుంచి 80 గ్రాముల మినరల్ మిశ్రమం, కొద్దిగా వున్నా మేలు.

ఇక సాధారణ పాడి గేదెకు యింత కంటే ఎక్కువ రేషను యివ్వాలి. 6 నుంచి 7 కిలోల ఎండిమేత లేదా పచ్చటి 20 నుంచి

(మిగతా 6 వ పేజీలో)

మధ్య 12 నుంచి 18 అంగు వుండేటట్టు చూడాలి. బాగా ఎత్తుగా పెరిగే రకములకు వరుసకు వరుసకు మధ్య 24 అంగు మొక్కకు మొక్కకు మధ్య 12 అంగు వుండేటట్టు నాటాలి. పత్తిమొక్కలను 6 మీ. మొక్కకొన్న గొర్రు తో కాని. నాగటిదాలతో కాని నాటవచ్చును. ఎకరానికు సాధారణంగా 3 నుంచి 4 కిలో గ్రాముల విత్తనములు కావాలను.

మొక్కలు పూతమీద వున్నప్పుడు, గింజకట్టు సమయములో తగినంత తేమ వుండితీరాలి. తేమ లేనప్పుడు కొన్ని గింజలు తప్పక పోతాయి. వర్షములు లేనప్పుడు నేలకు నీరు పెట్టడం మంచి లాభదాయకము.

ఎరువులు

మన దేశములో ఈ పంటపై రసాయనిక ఎరువులు ప్రయోగించుట గురించి అంతగా పరిశీలన జరగలేదు. అయితే, అమెరికా, రష్యా, కెనడా, దక్షిణాఫ్రికా మొదలైన దేశములలో దీనిపై విస్తృతమైన పరిశోధనలు జరిగినట్లు తెలుస్తుంది. అంతకు పూర్వం ఈ పంటకు ఎరువులు వేయడం వలన మంచి ఫలితాలు కనిపించినట్లు తెలుస్తుంది. ప్రొద్దుతిరుగుడు పంట నుండి పంటకు ఎరువులు ఎరువులు వేయడం ఉపయోగకరమని తేలింది. ఉత్తర హిందూ దేశములోని మైదాన ప్రాంతములలో హెక్టారుకు సుమారు 40 నుంచి 45 వేల మొక్కలకు 200 కిలోగ్రాముల అమోనియం సల్ఫేటు 300 కిలోగ్రాముల సూపర్‌ఫాస్ఫేటు వేయగా 3 000 కిలోగ్రాముల పంట వచ్చినట్లు, మొత్తమీద ప్రొద్దుతిరుగుడు పంట నేల నుండి ఎక్కువ పోషకాలను పీల్చివేస్తున్నది.

ప్రొద్దుతిరుగుడు పంట నాటగానే నుండి అయిదు నెలలలో కోతకు వస్తుంది. పండిన పూలను కోసి, ఎండబెట్టి, కోటి గింజలను వేరుచేస్తారు. మొక్క కొన్ని షెల్లు గింజలను వేరుచేయడానికి ఎకరానికి ఒక్కొక్కటి చొప్పున నిలబెడతారు. ఆ తర్వాత గానుగ పట్టుకుని దీని నుండి నూనె తీస్తారు. ఈ నూనెలో 40 శాతం వరకు నూనె వుంటుంది. ఈ నూనెను వంటకు వాడుతారు. ఇది మంచి రుచిగలదిగా వుంటుంది. ఈ నూనెను వంటకు వాడితే ఆరోగ్యానికి మంచిదని తేలింది. ఈ నూనెను సబ్బుల తయారీలో కూడా వాడుతారు

ఆకాశవాణి ప్రసారాల ప్రభావం పరిశీలన

పౌరసంఘాలు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో వున్నట్టు కేంద్రమంత్రి వెల్లడి

బెంగుళూరు, మార్చి 10—

ప్రసారాలపై ప్రజాభిప్రాయ నేకరణకు పౌర సంఘాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను తాను పరిశీలిస్తున్నట్టు కేంద్ర రేడియో సమాచార శాఖామంత్రి శ్రీ కె. కె. షా నేడిక్కడ పత్రికలవారితో మాటాడుతూ తెలిపారు.

పౌర సంఘాల నియామకం తరువాత విద్యార్థి సంఘాలను నియమించడం జరుగగలదని ఆయన అన్నారు.

ఆకాశవాణి ప్రసారాలను ఏమేరకు ప్రజలు వింటున్నది పరిశీలించడానికి కేంద్ర రేడియో, సమాచార మంత్రిత్వశాఖకు చెందిన పరిశోధక బృందం దేశంలో పర్యటించ గలదని. ప్రజలనుంచి అభిప్రాయాలను పేర రించగలదని ఆయన అన్నారు.

ఈ శతాబ్దాంతానికి ప్రపంచ జనాభా 700 కోట్లకు వృద్ధి

వాషింగ్టన్, మార్చి 10—2000 సంవత్సరాలనాటికి ప్రపంచం జనాభా 700 కోట్లు కాగలదని నేడిక్కడ విడుదల చేసిన లెక్కలనుబట్టి తెల్పున్నది.

ప్రస్తుతం ప్రపంచంలో జనాభా పెరుగుదల విసుపానికి 132 మంది రేటు వంతున వున్నది.

ఐక్యరాజ్య సమితి జనాభా లెక్కల నేకరణ గ్రంథంలో వి అంశం అధారంగా 1968 జనవరి ఒకటవ తేదిన ప్రపంచ జనసంఖ్య 344 కోట్ల 30 లక్షలుగా జనసంఖ్య నేకరణ సంబంధించిన ఒక ప్రయివేటుసంస్థ అంచనా వేసింది.

ప్రపంచ జనాభా 1969 నాటికి 400 కోట్లు, 1983 నాటికి 500 కోట్లు కాకపోయినా కూడా ఈ పాప్యులేషన రిఫరెన్స్ బ్యూరో అంచనా వేసింది

ఈ సంవత్సరం 110 లక్షల మంది పిల్లలు పుడ గలరని 400 లక్షల మంది చనిపోగలరని బ్యూరో అంచనా కట్టింది.

అంటే 225 జననాలకు 98 మరణాలు లేక విసుపానికి 132 మంది రేటున జన సంఖ్య వృద్ధి.

"నేను ఎవరు" తెలుగు గ్రంథానికి ప్రభుత్వం బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 10—కొద్దిగా అభివృద్ధులై సవారి విధిత్రం ప్రాయంలోని 18 పు నకాలకు ఒక్కొక్క దానికి పిల్లలు మూడుమలి విద్యాడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఎన్నిక చేసింది.

ఈ విధంగా ఎన్నిక చేయబడిన గ్రంథాలలో నాలుగు హిందీలో, ఆంగ్లంలో, కన్నడ, తెలుగు, మరాఠీ, ఒరియా, ఉర్దూలో ఒక్కొక్కటి వున్నవి

శ్రీ దేవులపల్లి ప్రభాకరరావు వ్రాసిన "నేను ఎవరు" అనే గ్రంథం తెలుగులో బహుమతికి ఎన్నిక చేశారు.

బరౌనీ పెట్రోల్ శుద్ధికర్మాగారం

మాంఘీర్, మార్చి 10—బరౌనీ పెట్రోల్ శుద్ధికర్మాగారాన్ని మూసివేయవలసిందని కేంద్ర ఆదేశం అందినట్లు ఆ తత్వాన నేడు మాంఘీర్ మునిసిపల్ బోర్డు సమావేశంలో తీర్మానించారు.

బరౌనీ పెట్రోల్ శుద్ధికర్మాగారం తిరిగి నడిపేయడానికి అనుమతించాలని కోరుతూ ఆ సంస్థ అనుమతించాలని.

బరౌనీ పెట్రోల్ శుద్ధికర్మాగారం మూసివేయడం వల్ల గంగా నదిజలాలను కలుషితం చేయనవని ఆయన నేడు పేర్కొనింది.

హైదరాబాద్‌లో బక్రీద్ పర్వదినం

హైదరాబాద్, మార్చి 10— బక్రీదు పర్వదినం సందర్భంగా ఈ నగరంలో ప్రార్థనలతో ఆరంభమైనవి. ముస్లిములు ఎడ్డు ఈదీ పర్వదినం జరిపారు.

ఈదీగాహ్, మీరీ ఆలంల వద్ద లక్షలకు పైగా ప్రార్థనలలో పాల్గొన్నారు.

కర్నూలు వైద్యశాలకు ఆటల పోటీలు

కర్నూలు, మార్చి 10— స్థానిక వైద్యశాలకు 11 వ ఆటల పోటీల వార్షికోత్సవం ఇటీవల జరిగినది. ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంటు శ్రీ కె. రమేశనాయుడు వచ్చారు. శ్రీమతి ప్రేమలాలు బహుమతులను జయప్రదానం చేశారు. ప్రస్తుతం శ్రీ పి. ఎస్. కె. హరనాథ్ పాల్గొనగా పలువురు పోటీలలో నాల్గవ సంవత్సర విద్యార్థి శ్రీ ఎస్. సత్యనారాయణ శ్రీల పోటీలలో మూడవ సంవత్సర విద్యార్థి కుమారి ఎస్. సుజాత వారు ఉపకులపతి బహుమతులు పొందారు.

కాశ్మీర్ స్వేచ్ఛ కాంక్షను ఏ శక్తి అణచజాలదట

షేక్ అబ్దుల్లా పసుబ్లు

శ్రీనగర్, మార్చి 10—తమకు స్వేచ్ఛ కావాలన్న కాశ్మీర్ ప్రజల ఆకాంక్షను ఏ శక్తి అణచివేయజాలదని షేక్ అబ్దుల్లా నేడిక్కడ జరిగిన ఒక పెద్ద వ్రార్థనా సమావేశంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ వర్యటన వందర్భంలో తనకు ఈ అభిప్రాయం కలిగినట్టు ఆయన చెప్పారు.

కాశ్మీర్ ప్రజలు శతాబ్దాలుగా పోరాడుతూ వస్తున్నారు. వారికి అయుధాలు లేవు. అయినా గౌరవంగా బ్రతకాలన్న దృఢసంకల్పం వారికివుంది" అని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

కాశ్మీర్ ప్రజలు పెక్కు అగ్నిపరీక్షలను గుర్తుయారని ఆయన అన్నారు.

కేవలం పినాదాలు, వార్తా పత్రికల ప్రచారంవల్ల కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగం కాజాలదని. కాశ్మీరీలు చెప్పినప్పుడు మాత్రమే అది భారత దేశంలో భాగం కాగలదని షేక్ ఉద్ఘాటించారు.

ఇండియా పాకిస్తానుల మధ్య రాజీ రహస్యం వుంటే కాశ్మీర్ గౌరవంగా మనగలదని ఆయన ఉద్ఘాటించారు.

బాషా సమస్య

త్వరలో పరిష్కారం కాగలదని కేంద్ర మంత్రి శ్రీ షా ఆశాభావం

బెంగుళూరు, మార్చి 10—బాషా సమస్య త్వరలో పరిష్కారం కాగలదని అభిప్రాయపడ్డారు కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా వెల్లడించారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ కామరాజ్, శ్రీ వి. ఎన్. అన్నాదురై, శ్రీ వి. రాజగోపాలాచారి త్వరలో సమావేశం కాగలరని భాషా సమస్యకు పరిష్కారం కనుగొనగలరని తాను ఆశిస్తున్నానని అన్నారు.

భాషా సమస్యపై హెచ్చుకాలం వివాదం కొనసాగడం శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు.

పశ్చిమ గోదావరి ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ

త్వరలో బోధన్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 35 లక్షల రూపాయల అంచనా ఖర్చుతో పిండాల చుగరీ ఫ్యాక్టరీ నేనేజ్ మెంట్ వారు పక్కగా కాన్పు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని స్థాపించనున్నారు.

ఈ సంవత్సరం మే 16వ తేదీ నుంచి ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించ గలదని నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి.వి.ఎస్. మణి నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.



బీహార్, గుజరాత్‌లలో వ్యవసాయ పరిశోధన కేంద్రాలను నెలకొల్పడానికి అవకాశమిచ్చే ఒప్పందంపై ఢిల్లీలో జపాన్ రాయబారి శ్రీ ఇనేకి, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి శ్రీ బొంబవాలే సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం

అఖిల భారత విద్యుచ్ఛక్తి గ్రిడ్

సత్వరమే ఏర్పాటు చేయాలని కేంద్ర సంప్రతింపుల మండలి సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 9—

అంతర్ రాష్ట్రీయ, అంతర్ మండల విద్యుచ్ఛక్తి లింకులు సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయాలని కేంద్ర ఎలక్ట్రిసిటీ సంప్రతింపుల మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. మండలిలో రాష్ట్రాల మంత్రులు, ప్రణాళికా సంఘం ప్రతినిధులు, విద్యుచ్ఛక్తి పరికరాల వాణిజ్య సంస్థల ప్రతినిధులు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖల అధికారులు వున్నారు.

గాంధీజీ శత జయంతి ఉత్సవాలనాటికి లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనే లక్ష్యాన్ని మరొక సంవత్సరం (1970) వరకు నెట్ సమావేశంలో పొడిగించారు.

ఆర్థిక చిక్కుల దృష్ట్యా ఈ చర్య అని కార్యమయింది.

దేశ ఆర్థిక పురోభివృద్ధి సాధనలో విద్యుచ్ఛక్తికి కీలక పాత్ర వున్నందున నాణ్యత ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని ఈ సమావేశం నేడు సిఫారసు చేసింది.

అంతర్ రాష్ట్రీయ, అంతర్ మండలాల లింకుల ఏర్పాటును కేంద్రం ఆర్థిక సహాయం చేయాలని కూడా ఈ సమావేశం సిఫారసు చేసింది. డాక్టర్ రహమాన్ నాయకత్వం ప్రాతిపదికపై కేంద్ర ఆర్థిక సహాయం వుండాలని సూచించడం జరిగింది.

మొత్తం దేశంలో వచ్చే ఎదేళ్ళకు వర్తించే విద్యుచ్ఛక్తి రేటును నిర్ణయించాలని కేంద్రమంత్రి డాక్టర్ రావు సూచించారు.

రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి రేట్లలో వ్యత్యాసాలున్నాయని ఆయన అంగీకరించారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి హెచ్చినకొలది దాని సరఫరాను చక్కగా గ్రేడ్ కొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి సప్లయిలో జరిగే నష్టం ఇండియాలో చాల హెచ్చుగా వున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ నష్టం మొత్తం ఉత్పత్తిలో నూటికి 25 వంతు వున్నదని అభివృద్ధి చెందిన దేశాలలో తొమ్మిదవంతు మాత్రమేనని ఆయన అన్నారు.

ఈ నష్టం తగ్గించవలసిన అవసరం వుందని డాక్టర్ రావు అన్నారు.

వచ్చే ఆరు సంవత్సరాలలో రెట్టింపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సప్లయిలైనుల నిర్మాణానికి మొత్తం 4000 కోట్ల రూపాయలు అవసరమని అయిన అన్నారు.

ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి బోర్డులు తమ వనరులను అభివృద్ధిపరచుకొనాలని అన్నారు.

విదేశ మారకద్రవ్యవ్యయం తగ్గించిన పక్షంలో కొత్త పథకాలు అమోదించడం సులభం కాగలదని అయిన అన్నారు.

రాబీ పంటకాలంలో వ్యవసాయ విధానం

చర్చకు 16 వ తేదీన ఢిల్లీలో 11 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

బొంబాయి, మార్చి 9—

రాబీ పంటలకు సంబంధించిన విధానాన్ని గురించి చర్చించేనిమిత్తం రాబీ పంటలను పండించే 11 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం 16వ తేదీన జరగనున్నట్టు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడిక్కడ ప్రకటించారు.

దేశంలో ఆహార ఎగుమతి మిగులుందిన దని శ్రీ షిండే నేడు పత్రికలవారికి వెల్లడించారు. ఢిల్లీ, కాన్పూర్‌లలో చేసినట్టుగానే మరికొన్ని పట్టణాలలో రేషనింగ్ నడిపించుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించ గలదని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర ప్రభుత్వం కోరిన పక్షంలో షోలాపూర్, నాగపూర్‌లలో రేషనింగ్ రద్దు చేయడానికి కేంద్రం అనుమతించగలదని. అయితే బొంబాయి, పూనా నగరాలలో మాత్రం రేషనింగ్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం అనుమతించనదేనని శ్రీ షిండే స్పష్టంచేశారు.

హైదరాబాద్‌లో రేషనింగ్ రద్దు విషయం కేంద్రం అనుమతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినదని, అందుకు కేంద్రం కూడా అనుమతించినదని శ్రీ షిండే వివరించారు.

వచ్చే ఏడాది నిరుద్యోగులకు పంచదార సమృద్ధిగా లభ్యం కాగలదని, ఈ ఏడాది చెరకు సాగుబడి 30 శాతం మేరకు హెచ్చినందున పంచదార ధర కూడా తగ్గగలదని ఆయన చెప్పారు.

మాంజఫర్‌పూర్ జైలు ఖైదీల తిరుగుబాటు ప్రయత్నంపై విచారణ

పాట్నా, మార్చి 10—ముజఫర్‌పూర్ సెంట్రల్ జైలులో గత ఆదివారం దాదాపు 400 మంది ఖైదీలు తిరుగుబాటుకు ప్రయత్నించిన విషయాన్ని గురించి దర్యాప్తు జరపడానికి బీహార్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏకపక్షంగా ఈ దర్యాప్తు జరుపుతారని జైళ్ళశాఖామంత్రి శ్రీ అహ్మద్ కరీం నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

జైలర్, అసిస్టెంటు జైలర్లను వెంటనే బదిలీ చేయాలని ఉత్తర్వులు పంపినట్టు ఆయన తెలియజేశారు.

శ్రీ కరీం మాట్లాడుతూ కలసి 7, 8 తేదీలలో జైలును సూచిస్తామన్నారు.

ఖైదీలు, పల్లంబులు వంటి ఆయుధాలను సేకరించారని, హింసా చర్యలు చెలరేగి వుండివుంటే, అధికారులు సులభంగా అణచగలిగేవారు కారని ఆయన తెలియజేశారు.

మంత్రులు హామీ ఇచ్చిన తర్వాత వారు తమ ఆయుధాలను అప్పగించారు. జైలు అధికారులపై ఎంతో కొలంగా వున్న ఫిర్యాదులే ఈ అల్లర్లకు ప్రధాన కారణమట.

గ్రామీణ ప్రాంతంలో హెచ్చుగా కుటుంబ నియంత్రణ కేంద్రాలు

న్యూఢిల్లీ, మార్చి 10— గ్రామీణ ప్రాంతాలలో హెచ్చుగా కుటుంబ నియంత్రణ కేంద్రాలను, అనుకేంద్రాలను త్వరగా ప్రారంభించడం జరిగగలదు.

ఈ సందర్భంలో దార్లు కొరత నివారణకు వైద్యులు చేస్తున్నవారిని ఈ కేంద్రాలలో వినియోగించడం జరిగగలదు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలులో ఎక్కువ స్థాయిలోని నాయకులు, గ్రామ పెద్దలు, సేవకుల సహాయాన్ని స్వీకరిస్తారు.

సర్పంచులు కుటుంబ నియంత్రణలో పనిచేస్తారు.

ఆంధ్రప్రదేశ్ లేబర్ వార్తలు

ఏప్రిల్ 31 వ తేదీన ప్రారంభం సమస్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—ఆంధ్రప్రదేశ్ లేబర్ వార్తల ప్రారంభసంచిక, 1968 డిసెంబరు త్రైమాసికం ఏప్రిల్ 30, మే ఒకటి తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఆధ్వర్యంలో వివిధ సమస్యలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆర్గుల్ ఆఫ్రికన్లకు ఉరిశిక్ష తప్పింపుకు న్యాయవేత్తల యత్నం

కాలిఫోర్నియా, మార్చి 9— నోమదాసం నాడు ఉరిశిక్షకు గురికావలసిన అరుగుడు ఆఫ్రికన్ ప్రజాజాలను రక్షించడానికి వేడు న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నాలు చేశారు.

ఈ అరుగుడు ఆఫ్రికన్లకు క్షమాభిక్ష ప్రసాదించవలసిందిగా వేడు ప్రతిపాదన పెట్టవలసిందిగా అధికారులను అభ్యర్థించారు.

అయితే పరిపాలన బాధ్యత స్వయంగా ఏమైనా పెద్ద పనులు చేయడం జరిగిందో లేదో తమకు తెలియనని ఆయుగుడు ఆఫ్రికన్ న్యాయవాదులు తెలియచేశారు.

మరణశిక్ష విధించబడి జైలులోవున్న 116 ఆఫ్రికన్లలో కనీసం కొందరికైనా క్షమాభిక్ష లభించాలని పలువురు ప్రముఖులు ఆశిస్తున్నారు.

కాలిఫోర్నియా కాలమాన ప్రకారం ఈ ఆదివారం ఆఫ్రికన్లను ఉరితీసే నోమదాసం ఉదయం 11.30 గంటలకు అమలు చేయబడుతుంది.

తెలంగాణా గ్రామాధికారుల వేతనాలు

చెల్లింపుకు రెవిన్యూబోర్డు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10—1967-68 సంవత్సరాలలో పనిచేసిన గ్రామాధికారులకు చెల్లించవలసిన వేతనాలను విడుదలకు ఆదేశించినట్టు రెవిన్యూబోర్డు సభ్యులు తెలంగాణా కలెక్టర్లకు తెలియచేసింది.

సెప్టెంబరు 30, 68 నాటికి 3,73,300 రూపాయలు, పరిపాలన సంస్థలకు 9,87,300 రూపాయలు, 19,37,700 రూపాయలు మొత్తం 11,26,400 రూపాయలు చెల్లింపులు జరిగినట్టు.

పార్లమెంటులో డి. ఎం. కె. ప్రముఖ నాయకులు శ్రీ అంబాశంకర్ పార్టీల చేసిన వినతి సందర్భంలో కొన్నిచోట్ల ఇమాసులు చెల్లిస్తున్న అధికారిక వేతనాలు అక్రమంగా చేసినట్టు సమాచారార్థ.

బీహార్ శోషిత్‌దళ్ బలం పెరుగుదల

ఇండిపెండెంట్ సభ్యుడు అధికార పక్షంలో ప్రవేశం

పాట్నా, మార్చి 10— బీహార్ అసెంబ్లీ ఇండిపెండెంటు సభ్యుడు నేడు అధికారపక్షమైన శోషిత్‌దళ్‌లో చేరనున్నట్టు ప్రకటించారు.

శ్రీ రాయ్ ఇతరులకు ఐక్యసంఘటనను సమర్థిస్తున్నారు.

కొత్తగా ఈ సభ్యుడు చేరడంతో శోషిత్‌దళ్ బలం 39 కి పెరిగింది.

రాష్ట్రంలో రాష్ట్ర పతి పరిపాలనను, మధ్యంతర ఎన్నికలను నివారించడానికి కాను శోషిత్‌దళ్‌లో చేరినట్టు శ్రీ రాయ్ నేడిక్కడ ప్రకటనలో తెలిపారు.

ఐక్య సంఘటనకు చెందిన 10, 11 మంది సభ్యులు కూడా త్వరలో చేరే అవకాశం వుందని ఆయన అన్నారు.

ఆఫ్రికన్ యోధులకు ఢిల్లీసభ జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 9—రొడీషియాలో ముగ్గురు ఆఫ్రికన్ స్వాతంత్ర్య యోధుల ఉరితీతను నేడిక్కడ జరిగిన అఖిల పక్ష సభలో తీవ్రంగా నిరసించారు.

లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్, అధ్యక్ష శ్రీవాస్తవ, పి. కె. గుప్తాలు, ప్రొఫెసర్ హుమాయున్ కబీర్, శ్రీ హెమ్. దాయా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ప్రతినిధి ఆర్. నేడ ప్రభృతులు ఆఫ్రికన్ యోధులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సమావేశాన్ని ఆఫ్రికా భారతీయ మండలి ఏర్పాటు చేసింది.

పనాయ్ దివివద్ద విమాన ప్రమాదం

14 మంది మృతి

మనిలా, మార్చి 9— సుమారు ఏడు సదు పంలో పసిఫిక్‌లో ఎయిర్ మనిలా విమానం సముద్రంలో కూలి పోయింది.

పోయిన మంచి ప్రయాణికులు, అయిదుగురు సిబ్బంది మరణించారు.

ఉగాండా సుమారు 200 మంది ఆసియన్ల బహిష్కరణ

కంపాలా, మార్చి 9— 200 రోజులలో ప్రపంచ తేజా ఇదేనియా జనరల్ బాబాపు 200 మంది ఆసియులను దేశం నుంచి వెళ్ళగొట్టినందని జనరల్ ప్రభుత్వం నేడు ఆదేశించింది.

విషపూరితమైన సారాయి త్రాగిన అయిదుగురి మృతి

మరి నలుగురికి అస్వస్థత: హౌరాలో జరిగిన దుర్ఘటన

కలకత్తా, మార్చి 9— హౌరాలో నిన్న రాత్రి దొంగసారాయి తయారు చేసే గృహంలో, విషపూరితమైన సారాయిని వినియోగించిన ఫలితంగా అయిదుగురు వ్యక్తులు మరణించారు. మరి నలుగురు అస్వస్థులయ్యారు.

సారాయి సేవించి అస్వస్థులైనవారిని హౌరా ఆస్పత్రిలో చేర్చగా నలుగురు అక్కడే మరణించారని. మరి ఒకరు అతని నివాసంలో మరణించారని పోలీసులు తెలియజేశారు.

పోలీసులు నేడు దొంగ సారాయి తయారు చేసే కేంద్రంపై దాడిచేసి, సారాయి తయారుచేసి, సామగ్రిని పట్టుకొన్నారు.

యాత్రా కేంద్రంగా నాగార్జునసాగర్ అభివృద్ధి

రాష్ట్ర మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9— నాగార్జున సాగరాను, దాని చుట్టూవున్న పరిసరాలను, శ్రీశైలంవరకు 60 మైళ్ళ పొడవుగల కృష్ణానది భాగాన్ని అందంగా తీర్చిదిద్ది, ప్రపంచంలో ని ప్రముఖ యాత్రా స్థలాలలో ఒకటిగా చేయాలని సంకల్పించినట్టు రాష్ట్ర మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిక్కడ విల్లడించారు.

టూరిస్టులను, స్థానిక ప్రజలను నిర్వహించాలని సంకల్పించినట్టు కూడా నేడు పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చెప్పారు.

ఒక మ్యూజియంను నెలకొల్పిన నందికొండను కూడా అత్యంత ఆకర్షణీయమైన యాత్రాస్థలంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని, ఒక గెస్ట్‌హౌస్, ఒక క్యాంటీన్ ఏర్పాటు చేయబడినవని ఆయన వివరించారు.

యాత్రా కేంద్రంగా నాగార్జునసాగర్‌ను, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను కొనసాగిస్తూంటే కూడా పర్యటకులకు వారిని తీసుకువెళ్ళే కొనసాగుతున్నదని అయిన వివరించారు.

నాగార్జునసాగర్ సందర్శనకు తీసుకువెళ్ళే కొనసాగుతున్నదని సందర్శకులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాల సమకూర్చడం జరుగుతుంది. వచ్చే శనివారం రాత్రి నల్లగొండ లేదా యాత్రకు కూడా ఏర్పాటు చేశారు. లోయలోని వివిధ ప్రాంతాలకు వారిని తీసుకువెళ్ళడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి, స్పీకర్, చైర్మన్, ప్రతి పక్ష నాయకులు కూడా ఈ పర్యటనలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

టిబెట్‌లో తీవ్ర అరాజక పరిస్థితి

అంతర్యుద్ధం చెలరేగి పౌరపరిపాలన స్తంభించినట్టు దలైలామా వివరణ

ఇండియా "రాజకీయ తోడ్పాటుకు" విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 9— టిబెటియన్ ప్రజలు చైనా ఆక్రమణకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటంలో ఇండియా మరింతగా "రాజకీయ సాయంలో" సహాయం చేయాలని దలైలామా నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు.

"భారతీయ వాటి తాను తిరిగి స్వదేశం వెళ్ళడానికి దోహదం చేయగలదని నమ్మకం వున్నదని ఆయన ఇండియాలో నిర్వహించిన సమావేశం ఏర్పాటు చేసుకొన్న వెలాది టిబెటియన్ శరణార్థుల ఎదుట మాట్లాడుతూ అన్నారు.

తొమ్మిది సంవత్సరాల క్రితం లాసా తిరుగుబాటు సంస్మరణ సందర్భంలో దలైలామా నేడీ ప్రకటన చేశారు.

తాను స్వదేశం వెళ్ళగలమనే ఆశను విడనాడలేమని ఆ లక్ష్య సాధనకు కృషి చేయగలమని దలైలామా అన్నారు.

టిబెట్ ప్రజలు దుర్మార్గులకు గురైనారని. చైనా దురాక్రమణను సమర్థించిన దేశాలకు తాము ధన్యవాదాలు తెలుపుతూ వారు తమ ఆశయ సాధనకు తోడ్పడుటను కొనసాగించగలరని ఆశిస్తున్నామని అయిన తన అభిమతం మేరకు పిలుపులు చదివిన ప్రకటనలో పేర్కొన్నారు.

టిబెట్‌లోని చైనీయులు అసహనాన్ని ప్రదర్శిస్తారని. ముఖ్యంగా టిబెట్‌లో పరిపాలనగల దేశాలకు ఇటీవలి ఒప్పుగా వుండదని ఆయన అన్నారు.

ఈ దృష్టితోను, మానవతా దృక్పథంతోను తమ ఆశయ సాధనకు ఇతరుల తోడ్పాటును తాము ఆశ్చర్యిస్తున్నామని దలైలామా అన్నారు.

"స్వేచ్ఛను కోల్పోయి చేతకాలం తమ ఆశయ సాధనకు సహాయం అవసరం" అని ఆయన అన్నారు.

టిబెట్‌లో అంతర్యుద్ధం

టిబెట్‌లో తీవ్ర అంతర్యుద్ధం కొనసాగుతున్నదని దలైలామా తమకు అందిన సమాచారం వెల్లడిస్తున్నదని అన్నారు.

రెడ్‌గార్డులు, చైనీయులమధ్య భీషణ పోరాటం కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

ఇరువైపులకు తీవ్ర నష్టం సంభవించినదని. లాసాలో మిలిట్రీ, గ్యాంట్సికి రహదారి సంబంధాలు తెగిపోయినవని, వార్తా సంబంధాలు కూడా విచ్ఛిన్నమయినవని ఆయన అన్నారు.

టిబెట్‌లోని యువకులలో అధిక సంఖ్యకులు చైనా పరిపాలనను ప్రతిఘటిస్తున్నారని టిబెట్‌లోని యువ కమ్యూనిస్టులు కూడా దేశ ప్రజలతో కలసి సమరం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.

బౌద్ధ సన్యాసులను, సన్యాసినులను బౌద్ధాలయాలనుంచి బహిష్కరించి నారిచేత కూడా టిబెట్ పరిహద్దు దేశాలలో తలిపే అక్రమిత రహదారుల నిర్మాణంలో పని చేయించినారని దలైలామా అన్నారు.

టిబెట్ సంస్కృతినిచైనా కమ్యూనిస్టులు సర్వనాశనం చేస్తున్నారని. వేలాది పిల్లలను తమ తల్లిదండ్రుల నుంచి వేరుచేసి ప్రభుత్వం శిబిరాలలో వుంచారని అన్నారు. వారికి అక్కడ మావో సిద్ధాంతాలు బోధిస్తున్నారని అన్నారు.

టిబెట్‌లో పౌరపరిపాలన పూర్తిగా నాశనం అయిందని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులలో అలజడి

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 9— విద్యార్థుల అలజడి ఉపాధ్యాయులలో అలజడికి దోహదం చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

విద్యార్థులలో అలజడికి గురించి చర్చించడానికి ఏర్పాటు చేసినపక్షంలో ఆయన ప్రసంగిస్తూ ఉపాధ్యాయం సమస్యలలో విద్యార్థులు పొత్తు పెట్టుకొనరాదనే అన్నారు.

తమ వ్యవహారాలలో రాజకీయ చేతలకు, ఇతరులకు తావివ్వకుండా చేయడానికి విద్యార్థులు అనుమతించరాదని ముఖ్యమంత్రి అన్నారు.

హింసాయుత చర్యలకు స్వస్తి

ఉస్మానియా విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్, మార్చి 9— తమ లక్ష్యాన్నాధనకు హింసాయుత చర్యలకు దిగబోమని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు నేడు నిర్ణయించారు.

అయితే హింసాయుత చర్యలకు దిగక పోతే తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి రావనే దురభిప్రాయం తొలగిపోవాలని కూడా వారు సూచించారు.

విద్యార్థుల అలజడి సమస్యను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు తీర్మానం ఆమోదించడం జరిగింది.

ఢిల్లీలో మోటారు వాహనాల దొంగతనాలు

ఒకని అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 9—భారత రాజధాని నగరమైన ఢిల్లీలో ఇటీవల మోటారు వాహనాల దొంగతనాలు ఎక్కువైపోయాయి. ఇంతవరకు అట్టి దొంగతనాలు 30 జరిగాయి.

నేడు నగరంలో లజపత్ నగర్‌లో లజపత్‌భవనం పెరటిలో కూలిపోయి వుండిన ఒక రాయబార మోటార్ సైకిలును, ఒక కారాంచెవిద్వారా తీయడానికి యత్నిస్తున్న నరేంద్రకుమార్ అనే 18 ఏండ్ల యువకుడిని పోలీసులు పట్టుకొన్నారు. లజపత్ భవన్‌లో అప్పుడు ఒక సమావేశం జరుగుతున్నది.

పోలీసులు ఆ యువకుడి దర్యాప్తు చేయగా, 25 మోటారు కారులు, రెండు మోటారు సైకిళ్ళు, ఒక స్కూటర్ దొంగతనాలలో తనమీద నిందారోపణ వున్నట్టు ఆ యువకుడు విల్లడించాడు.

ఈ దొంగతనాలకు బాధ్యులైన ముఠా కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ముఠాలో నడుగురు వ్యక్తులున్నట్టు పోలీసులు భావిస్తున్నారు.

కలుషితమైన గంగా జలాల సమస్య

ఉన్నతాధికారులతో కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ రఘురామయ్య చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 9—

మాంఘీర్ సమీపంలో గంగానదీ జలాలు కలుషితం కావడం సమస్యపై కేంద్ర పెట్రోలియం కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు బీహార్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. సొహోనీతోను కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ, ఆరోగ్యశాఖ అధికారులతోను సంప్రతింపులు జరిపారు.

మాంఘీర్, జమాల్‌పూర్‌లకు ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లను గురించి నేటి సమావేశంలో చర్చించడ్డ విషయం స్పష్టమైనది. ప్రాణికంగావున్న బావుల నుంచి నీటి సరఫరా పునరుద్ధరించేంత వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొనసాగగలవు.

కేంద్రం సహాయం గురించి శ్రీ కె. రఘురామయ్య సోమినిచ్చారు.

మాంఘీర్‌లోని నీటి సప్లయి కేంద్రాలను పరిశుభ్రప

మంత్రి శ్రీ తోట రామస్వామి సంధ్యాల రాక

సంధ్యాల మార్చి 10 — రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న ఇక్కడికి వచ్చారు. శాసన సభ్యులు శ్రీ ఎస్. బి. సుబ్బాహెడ్ తమ గృహంలో మంత్రి గౌరవార్థం అల్పాహారం విందు చేశారు.

ఖుసాన్ మెరైన్ స్థావరంపై హానోయ్ సైనికుల దాడి

రాకెట్లు, మోర్టార్లతో 3 వందల రౌండ్లు కాల్పులు జరిపినట్లు సైగాన్‌లో ప్రకటన

దక్షిణ వియత్నాంలో చాలా ప్రాంతాలలో తీవ్రసంఘర్షణలు కొనసాగుతున్నట్లుకూడా వివరణ

సైగాన్, మార్చి 10 — ఖుసాన్ వద్ద మెరైన్ శిబిరంపై ఉత్తర వియత్నాం సైనికులు నిన్న రాకెట్లు, మోర్టార్లతో మూడు వందల రౌండు కాల్పులు జరిపినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

మెరైన్ శిబిరంచుట్టూ ఇండోర్లలో ఉత్తర వియత్నాం సైనికులు వున్నట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనలో స్వల్ప నష్టాలు సంభవించినవి.

డాంగ్‌హా వద్దగల అమెరికా మెరైన్ శిబిరానికి ఉత్తరంగా జరిగిన ఒక పోరాటంలో 164 మంది ఉత్తర వియత్నాం సైనికులు, 16 మంది మెరైన్స్ చనిపోయారు.

ఈ ప్రాంతానికి వంద మైళ్లు దక్షిణంగా జరిగిన ఒకపోరాటంలో 85మంది వియత్నాం సైనికులు, ఒక అమెరికన్ సైనికుడు మరణించగా, 25 మంది గాయపడినారు.

సైగాన్‌కు ఈశాన్య దిశగా జరిగిన మరొక పోరాటంలో 49 మంది గెరిల్లాలు మరణించారు. దక్షిణ వియత్నాంలో స్వల్ప నష్టాలు మాత్రమే సంభవించినవి.

ట్రాంగ్‌హాంగ్‌దావో వద్ద పోరులో 713 మంది గెరిల్లాల మృతి

సైగాన్ ప్రాంతంలోని ట్రాంగ్‌హాంగ్ దావో వద్ద జరిగిన పోరాటంలో 113 మంది గెరిల్లాలు మరణించారు. 67 మంది దక్షిణ వియత్నాం సైనికులు మరణించగా, 216 మంది గాయపడినారు.

గత రెండు మాసాలలో 5,831 మంది కమ్యూనిస్టుల మృతి

ఇది ఇలా వుండగా ఈ ఏడాది పోరాటం ప్రారంభమైనప్పటినుంచి మొత్తం 5,831 మంది కమ్యూనిస్టులుమరణించినట్లు సైగాన్‌లోని అమెరికాకార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నది. 2,763 మంది వియత్నాం పౌరులను గెరిల్లాలు ఎత్తుకునిపోయారని, 3,332 మంది తప్పిపోయారని ఆ ప్రకటనలో వివరించారు.

హ్యూ నగరంలో 475 మంది పౌరుల మృతి

హ్యూ నగరాన్ని, దానివరపర ప్రాంతాలను ఉత్తర వియత్నాం సైనికులు ఆక్రమించుకొన్నప్పుడు 475 మంది పౌరులను చంపివేసినట్లు అమెరికన్ అధికారులు ప్రకటించారు.

హ్యూ నగరంలో ని అధికారులు అందజేసిన సమాచారాలవల్ల ఈ లెక్కలు రూపొందించినట్లు అయన చెప్పారు.

అమెరికా వైమానిక స్థావరంగా ఒకినావా

వాషింగన్, మార్చి 10 — వియత్నాంపై విమానదాడులకు ఒకినావా శిబిరాన్ని విపరీతంగా వినియోగిస్తున్నట్లు అధికారులు కలవని వాషింగ్టన్ పోస్టు ఎత్తిక చిన్న వెల్లడించింది.

ఒకినావాలో ని 52 విమానాలు కలవని కూడా అమెరికా రక్షణ శాఖ తెలియజేసిందని, అయితే దాన్ని గురించి చర్చించడానికి నిరాకరించినదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అహమ్మదాబాద్ పత్రికలలో ప్రెస్ కార్మికుల సమ్మె

అహమ్మదాబాద్, మార్చి 10 — స్థానిక గుజరాతీ దిన పత్రికలు "సందేశ్" "గుజరాత్ సమాచార్" "జనసత్తా" ప్రెస్ కార్మికుల సమ్మె కారణంగా నిన్న వెలువడ లేదు.

ప్రెస్ కార్మికులు బోనస్-జీతాలపెంపు తొమ్మిది విధానములను అమలుపరచాలని కోరుతూ నిన్న భోజనాంతరం 5 గంటలకు కాలపట్టం లేకుండా సమ్మె ప్రారంభించారు.

స్మిత్ కిరాతక చర్యలను సమితి నిరోధించ జాలదా?

న్యూయార్క్‌లోని దౌత్యప్రతినిధుల ఆందోళన

న్యూయార్క్, మార్చి 10 — కొలిన్ రీలో మరొకంతమంది ఆఫ్రికనులను ఉరితీయనున్నట్లు వార్తలు రావడంతో దక్షిణాఫ్రికా సంఘటనం విషయంలో సమితి విఫలమైనట్లు ప్రతినిధులు అంగీకరిస్తున్నారు.

గత బుధవారంనాడు ముగ్గురు ఆఫ్రికన్‌ల ఉరితీతను గురించి వచ్చేవారంరోజుకు భద్రతామండలం చర్చించడం సాధ్యపడదని అభివృద్ధిచెందిన దేశాలవారు చెప్పారు.

ఆ ఆఫ్రికన్‌ల ఉరితీతను ఖండిస్తూ ప్రపంచ సంస్థ తీవ్రచర్యలను అమోదించడం మినహా ఏమి చేయజాలదని, ఆ తీవ్రచర్యలను కొలిన్ జరిగాని ప్రెటోరియాగానికాకరుచేయలేవని అభివృద్ధిచెందిన దేశాలవారు భావిస్తున్నారు.

ఇయాన్ స్మిత్ ప్రభుత్వంపై కొంత వత్తిడి తీసుకొని రావడానికి వీలుగా ఒక ఏకరాన్ని రూపొందించడానికి ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు రహస్యంగా చర్చలు జరుపుకున్నారు. అయితే భద్రతా సంఘం తీర్మానాల వల్ల దక్షిణ రొడీషియా తన విధానాలను మార్చుకునే అవకాశం కనబడడం లేదు.



మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రీ కుశ్వాహా రూపొందించిన ఈ దారు శిల్పానికి రాష్ట్రపతి బహుమతి లభించింది

సోవియెట్ యూనియన్, రుమేనియాల మధ్య తీవ్ర విభేదాలు

జినీవా నిరాయుధీకరణ సభలో అమెరికా, సోవియెట్ యూనియన్‌లు ప్రతిపాదించిన అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం ముసాయిదా విషయంలో వార్సా కూటం రాజ్యాల సంయుక్త ప్రకటనపై సంతకం చేయడానికి రుమేనియా నిరాకరించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం మంత్రులు, వార్సాకూటం ప్రధాన సైనికాధికారి ఇవాన్‌యా కుబోవ్‌స్కి.

వార్సాకూటం రాజ్యాల ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"వియత్నాం ప్రజలపై నానాటికి పెరుగుతున్న అమెరికా దురాక్రమణను గురించి చర్చించాము ఈ సమస్యపై ప్రకటనను ఏకగ్రీవంగా అమోదించడం జరిగింది. దాన్ని ప్రత్యేకంగా ప్రచురిస్తాము."

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై క్షుణ్ణంగా చర్చించి పరస్పర అభిప్రాయాలను తెలియజేసుకొన్నట్లు పేర్కొన్నారు. జినీవా నిరాయుధీకరణ సభలో అమెరికా, సోవియెట్ యూనియన్‌లు ప్రతిపాదించిన ముసాయిదాను ఈ రుమేనియా నిరాకరించినట్లు ఆ ప్రకటనలో తెలియజేశారు.

వియత్నాంపై అమెరికా దురాక్రమణ జరుపుతున్నదని, యుద్ధాన్ని విస్తరింప చేస్తున్నదని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులు జరపడం ద్వారా కొంతియత్ పరిష్కారానికి సంప్రదింపులకు అమెరికా అవకాశం కల్పిస్తున్నదని ఆ ప్రకటనలో విమర్శించారు.

ఆ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"దక్షిణ వియత్నాంలో జాతీయ విమోచన ఉద్యమాన్ని అణచివేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు సాగిస్తున్న హింసాకాండను వార్సాకూటం రాజ్యాలు ఏకగ్రీవంగా గర్హిస్తున్నవి."

వియత్నాం కమ్యూనిస్టులకు కమ్యూనిస్టు దేశాల సహాయం కొనసాగించబడుతుందని ఆ ప్రకటనలో వుటంకించారు. అయితే పట్టిక ఇవ్వని, ఉపసంఘాలను గురించి ఈ ప్రకటనలో ప్రస్తావించలేదు.

ఈ రెండు దేశాలతోను రుమేనియా స్నేహ సంబంధాలు వున్నాయి.



దారుశిల్పంలో రాష్ట్రపతి బహుమతి పొందిన శ్రీ కుశ్వాహా

అఖిలభారత మద్యనిషేధం మహాసభలు

మద్రాసులో ఏప్రిల్ 12వ తేదీన ప్రారంభం

మద్రాసు, మార్చి 10 — అఖిల భారత మద్యనిషేధం మహాసభలు ఏప్రిల్ 12, 13, 14వ తేదీలలో మద్రాసులో జరుగుతాయి

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై ఈ సభలను ప్రారంభోత్సవం చేస్తారు. డాక్టర్ సుశీలా నయ్యార్ అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, కామరాజ్, శ్రీ మన్నారాయణ, డాక్టర్ జీవరాజ్ మెహతా, ఎస్. ఐ. శీలం, శ్రీమతి సుచేతా కృపలానీ ప్రభృతులు పాల్గొంటారు. ప్రముఖ డాక్టర్లు, గాంధేయ వాదులు, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల మంత్రులు కూడా హాజరు కాగలరని అంచనా వున్నది.

మొత్తం 2500 మంది సుమారు నిండు మంది ప్రతినిధులు ఈ సభలకు హాజరు కానున్నారు.

ఇండియా పరిస్థితి

శ్రీ నాథ్‌పాయ్ హెచ్చరిక

పూణా, మార్చి 10 — ఇండియా "సర్వనాశనం" వైపుకు పయనిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ నిన్న హెచ్చరించారు.

బెంగాల్‌లో 11 మంది మాజీ ఎం. ఎల్. ఏ. లకు షోకాజ్ నోటీసు

— కాంగ్రెసు పార్టీ చర్య

కలకత్తా, మార్చి 10 — పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ఎందుకు చర్య తీసికొనరాదో సంజాయిషీ తెలుపుకోవలసిందిగా పదకొండు మంది మాజీ ఎం. ఎల్. ఏ. లకు పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిన్న నోటీసులను పంపింది.

ఈ పదకొండుమంది మాజీ ఎం ఎల్ ఏ లలో మాజీ స్పీకర్, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ శంకరదాస్ పాత్రో, మాజీ ఉప మంత్రి శ్రీ కె. ఎ. మీర్జా కూడా వున్నారు. కాంగ్రెసు భవన్ వర్గాలు వెల్లడించాయి.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. మిశ్రా జారీచేసిన ఈ షోకాజ్ నోటీసులకు మార్చి 20 వ తేదీలోగా సమాధానాలను పంపవలసివుంటుందని కూడా ఈ వర్గాలు తెలియజేశాయి.

హైదరాబాద్ హోటల్స్‌లో ధరల తగ్గింపుకు విజ్ఞప్తి

లేదంటే ఆందోళన చేయగలమని ఉస్మానియా విద్యార్థుల ప్రకటన

హైదరాబాద్, మార్చి 10 — హైదరాబాద్‌లోని హోటల్ యజమానులు పెంచాయి. ఢిల్లీలో ని హోటల్స్ యజమానులతో సమావేశంలోని రేట్లను తగ్గించనట్లే, నగరంలోని హోటళ్ళకు తిమ్మిండారాల అధిక ధరలపట్ల ఉపసంగా తమ ఆందోళన తెలిగి కొనసాగించగలమని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం హెచ్చరించింది.

విద్యావసర వస్తువులపై ధరలు ఇప్పుడు తగ్గిపోయాయని; వియ్యం రేషన్ కూడా ఎత్తివేయాలని ప్రతిపాదన కలదని, తిమ్మిండారాల రేట్లను తగ్గించడంలో హోటల్ యజమానులు సహకరించనందని విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పి. ఆర్. జైన్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

యు.పి.లో ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు పార్టీ యత్నాలు

లక్నో, మార్చి 10 — రాష్ట్ర అక్కౌంటును పార్లమెంటు ఆమోదించిన వెంటనే తన మంత్రివర్గం ఏర్పాటు చేయాలని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ జగన్నాథ్ దాస్ నేటి రాత్రి పత్రికల వారితో మాట్లాడుతూ, రాష్ట్ర విధానసభలో తమ పార్టీకి "గణనీయమైన మెజారిటీ" వున్నదని తెలియ జేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అక్కౌంటును పార్లమెంటు ఆమోదించిన వెంటనే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసుపార్టీ తగు చర్యలు గైకొనగలదని ఆయన చెప్పారు.

ఈలోగా సంయుక్త విధాయక్ దళంలోని భాగస్వాములైన కొన్ని పార్టీల నాయకులు తమలో వున్న విభేదాలు పరిష్కారానికి చర్చలు జరిపేందుకు తమ ఇక్కడ సమావేశమయ్యారు. అయితే ఎట్టి పరిష్కారం కుదరలేదని తెలుస్తున్నది.

రాష్ట్ర ఎస్. ఎస్. పి. పార్లమెంటరీ బోర్డు నిన్న ఇక్కడ సమావేశమై సంయుక్త విధాయక్ దళ నాయకత్వం సమస్యపట్ల వైఖరిలోని పెట్టుబడి పెట్టకుండా వుండవలసిందిగా తమ సభ్యులకు కోడుతూ తీర్మానించింది.

సంయుక్త విధాయక్‌దళ్ తిరిగి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసిన పక్షంలో, దళ అంగీకృత కార్యక్రమాన్ని అమలుపరిచేందుకు ఎస్. ఎస్. పి. వత్తిడి చేయాలని నిర్ణయించారు.

కేరళ ఆరోగ్యమంత్రికి కొట్టిన తప్పిన ప్రమాదం

అలప్పి, మార్చి 10 — కేరళ ఆరోగ్య మంత్రి శ్రీ వి. వెల్లింగన్ ప్రయాణిస్తుండగా కల్లుమల జంక్షన్ వద్ద ఒక లారీతో ఆ కారు ఢీకొన్నది శ్రీ వెల్లింగన్‌కు కొద్దిలో ప్రమాదం తప్పింది

కురిక్కాడులో జరిగే ఒక ఉత్సవానికి హాజరు కావడానికి శ్రీ వెల్లింగన్ వస్తున్నందుకు శనివారం మార్గమధ్యలో ఈ ప్రమాదం సంభవించింది.

ఆయన కారు దెబ్బతిన్నది. అయితే మంత్రికి ఎట్టి గాయాలు తగలలేదు.

శ్రీ బి.వి.జి. కృష్ణమూర్తి మృతికి సంతాపం

విజయవాడ, మార్చి 10 — ఆంధ్ర బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల ఆరవ తారీఖున తిరోగమించిన రామమోహన్ గ్రంథాలయంలో శ్రీ బి.వి.జి. కృష్ణమూర్తి మరణానికి శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన సంతాపసభ జరిగినది.

వర్తకుడు కృష్ణమూర్తి ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులకు, సంఘానికి అపారమైన సేవ చేశారని వక్తలు ప్రశంసించారు.

ఎక్కువ నున్నగా గడ్డముచేయుటకు
రెండు వైపులా పదును కలదు
రేజరులో దిరిగిపోదు
చాల కాలము మన్నుతుంది
ZENITH
ZENITH
SPECIAL BLADE
సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు ఎల్లప్పుడూ జెనిత్ బ్లేడులనే వాడండి
హింద్ రేజర్ & బ్లేడ్ కం ప్రైవేట్ లి.
Ad/104 B

వర్గీకృత ప్రకటనలు

పోలీసు పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్స్ చట్టం: 1956 క్రింద స్థాపింపబడినది)
మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

శ్రీ తుమ్మల బాబయ్య జీవితంపై జారీ చేసిన పాలసీ నెం. 12016973 నందు గల ప్రామిసరీ నోటులు నోటీసు ఇవ్వడమైనది [illegible] పోయినట్లు వెలువడినట్లయితే ఎట్టి అర్థంతరము మాకు చెరవచో దూస్లేటు పాలసీ ఇవ్వబడును

(సం) ఎం. రామారావు
